# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

గురువారం 17, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ




## కలెక్టరేట్ ముట్టడి

# ఉద్రిక్తం

### ఎస్ఆర్ గార్డెన్స్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించిన రైతు జేఏసీ

- నాగపూర్ టు అమరావతి హైవే అలైన్మెంట్ మార్చాలి
- పోలీసులకు-అఖిలపక్ష పార్టీల నాయకులు, రైతులకు మధ్య తోపులాట
- కలెక్టరేట్ గేట్లు ఎక్కేందుకు ప్రయత్నించిన పలు పార్టీల నాయకులు రైతులు
- రైతులను పట్ల నిర్బంధం ప్రయోగిస్తే చూస్తూ ఊరుకునేది లేదు..
- రైతుల నిర్బంధించి సర్వే చేస్తారా.. సిగ్గుచేటు
- పోరాటాల గడ్డ ఖమ్మంలో ఇట్లాంటి ఆటలు సాగవు
- రైతులను ఇబ్బంది పెడితే ఖమ్మంను స్తంభింపచేస్తాం..: సీపీఎం, సీపీఐ,కాంగ్రెస్, సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా, టిడిపి పార్టీల నాయకుల హెచ్చరిక

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**నాగపూర్ టు అమరావతి** గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం గతవారం జిల్లా పరిధిలోని రఘునాధపాలెం మండలంలో చేపట్టిన నిర్బంధ సర్వేని వ్యతిరేకిస్తూ, అంత క్రితం కనుమూరు వందనం గ్రామాల్లో పోలీస్ పహార మధ్య నిర్వహించిన సర్వే కి వ్యతిరేకంగా నాగపూర్ టు అమరావతి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అలైన్మెంట్ మార్చాలని భూనిర్వశిత జేఏసీ మరియు అఖిలపక్ష పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ఎస్ ఆర్ గార్డెన్ నుండి నిర్బంధ సర్వీస్ మిగతా 2లో..






# మార్క్సిజం అజేయం

- ప్రజా గాయకుడు గద్దర్..
- ప్రజాస్వామ్య వాది జహీరుద్దీన్ అలీ ఖాన్..
- వీరి అకాల మరణం ప్రజాస్వామ్య పోరాటాలకు తీరనిలోటు..
- ప్రముఖ డాక్టర్ ఎం.ఎఫ్.గోపీనాథ్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మార్క్సిజం అజేయమైందనీ, ప్రజా గాయకుడు గద్దర్, ప్రజాస్వామ్య వాది జహీరుద్దీన్ అలీ ఖాన్ అకాల మరణం ప్రజాస్వామ్య పోరాటాలకు తీరనిలోటు అలాగే ప్రజాస్వామ్య పోరాటాలకు నష్టం అని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గద్దర్, జహీరుద్దీన్ అలీఖాన్ సంస్మరణ సభ కార్పొరేటర్ బిజీ క్లైమెంట్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అతిథులు నిర్వాహకులు గద్దర్ జహీరుద్దీన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని 2నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గోపీనాథ్ మిగతా 2లో..

## నామ ముత్తయ్య ట్రస్ట్

# సేవలు అద్భుతం

- సేవకు ప్రతిరూపం ఎంపీ నామ
- నామ ముత్తయ్య ట్రస్ నేతృత్వంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు
- పేదలకు నామ అండ
- పేదలకు నామ చేయూత
- ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాలతో నాయకన్ గూడెంలోని ఆటో అడ్డాల్లోని ఆటో కార్మికులందరికీ ఖాకీ చొక్కాలు పంపిణీ కార్యక్రమంలో పలువురు వక్తలు ఉద్ఘాటన



కూసుమంచి, ఆగస్టు 16, కెరటం న్యూస్

నామ ముత్తయ్య మెమో రియల్ ట్రస్ట్ సేవలు ఎంతో అద్భుతమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ లోక్సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో బుధవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెంలోని అన్ని ఆటో అడ్డాల్లో పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, పార్టీ జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న చేతుల మీదుగా ఆటో కార్మికులందరికీ పెద్ద ఎత్తున ఖాకీ మిగతా 2లో..

# కలెక్టరేట్ ముట్టడి

# ఉద్రిక్తం





(మొదటిపేజీ తరువాయి..)

సిగ్గుచేటు అంటూ అలైన్మెంట్ మార్చాలని నినాదాలు చేస్తూ రైతు జేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల నాయకులు, రైతులు పెద్ద ఎత్తున ప్రదర్శనగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. ఒక్కసారిగా రైతులు కలెక్టరేట్ లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నిచ్చారు. అప్పటికే పోలీసులు కలెక్టరేట్ వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు బార్కెట్లు పెట్టి కలెక్టరేట్ గేట్లను మూసివేశారు. కలెక్టరేట్ లోనికి వెళ్లే అందుకు యత్నించిన రైతులను రాజకీయ పార్టీల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పోలీసులు మధ్య వాగ్వాదం జరిగింది. తోపులాటకు దారితీసింది. కలెక్టరేట్ గేటు బయట ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు లు మాట్లాడుతూ రైతుల భూ పోరాటం తీవ్ర స్థాయికి చేరింది. రైతులు చూపించే తెగువ, ధైర్యంతోనే పోరాటం విజయం సాధిస్తుందన్నారు. రైతుల పోరాటానికి సీపీఎం పార్టీ పూర్తిగా మద్దతిస్తుందన్నారు. రైతులు చట్ట విరుద్ధంగా వ్యవహరించడం లేదని, ప్రభుత్వమే చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తోందన్నారు. రైతు పోరాటం వీధి పోరాటం కాదు, చట్టబద్ధమైన పోరాట మన్నారు. 90శాతం మంది రైతులు అంగీకరిస్తేనే ప్రభుత్వం రైతుల నుండి భూమిని తీసుకోవాలని చట్టంలో వుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అలైన్మెంట్ మార్పు విషయంలో చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని అన్నారు. రైతు పోరాటం ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. రైతును చిన్నచూపు చూస్తున్నారాని. పోలీసులతో ఇబ్బంది పెడితే ఖమ్మంను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. పోరాడితేనే మన భూములు మనకు మిగులుతాయన్నారు. వద్దన్న చోట రోడ్లు వేస్తున్నారు.కావాలన్న రోడ్లు వేయడం లేదన్నారు. పోరాటాల పురిటి గడ్డ ఖమ్మంలో రైతుల జోలికొస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఖమ్మం పౌరుషం చూపెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్, సిపిఐ(ఎంఎల్) ప్రజపంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా నాయకులు కొండపాల కరుణాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాగ%శీ% హేమంతరావు, సిపిఎం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిలు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘాల నాయకులు కొడపర్తి గోవిందరావు, బొంతు రాంబాబు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, రైతు జేపీసీ నాయకులు తక్కెలపాటి భద్రయ్య, వేములపల్లి సుధీర్, నాగండ్ల శ్రీధర్, మందనపు రవీందర్, వేముల సతీష్, పెంట్యాల వెంకటేశ్వర్లు నగర కాంగ్రెస్ నాయకులు ఎస్ డి జావిద్, కార్పొరేటర్ మిక్కిలినేని నరేంద్ర, రైతు సంఘులు, మహిళ సంఘులు, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు, యువజన సంఘల నాయకులు పాల్గొని మద్దతు తెలియజేశారు.

# మార్క్సిజం అజేయం



(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడుతూ.. దేశంలో ప్రధాన శత్రువులు బ్రాహ్మణిజం, క్యాపిటలిజమని తెలిపారు. సమాజంలోకి కుల వ్యవస్థను తీసుకొచ్చింది బ్రాహ్మణిజం అని, ప్రజల మధ్య చేసే పనిని బట్టి వర్గాలను సృష్టించారని తెలిపారు. ప్రపంచంలో 800 కోట్ల మంది జనాభా ఉన్న కేవలం భారత దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు మాత్రమే కుల వ్యవస్థను పాటిస్తున్నారని తెలిపారు. బ్రాహ్మణిజం మార్క్సిజం ని మింగేసిందని, కమ్యూనిస్టులు సైతం పోరాడే పరిస్థితి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులు అందరూ ఐక్యంగా మత, కులరహిత సమాజం కోసం ప్రజాస్వామ్యతవాదులు కుల వ్యతిరేక వాదులు మేధావు లను కలుపుకొని ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు . కమ్యూనిస్టులు బ్రాహ్మణిజం గురించి మాట్లాడకపోతే మద్దతు ఇచ్చినట్లుగానే భావించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ , బిజెపి, బజరంగ్దళ్, విహెచ్పి వంటి మత సంస్థలను భూస్థాపితం చేసిన రోజునే ప్రజాస్వామ్యం బతకగలుగుతుందని లేదంటే ప్రజలు ప్రస్తుత సమాజంలో బ్రతికే అవకాశం ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లు హత్యాకాండలేందుకు నిదర్శనం అన్నారు. వర్గ రహిత సమాజం కోసం ప్రజా గాయకుడు గద్దర్, ప్రజాస్వామ్యవాది జహీరుద్దీన్ ఎన్నో ఉద్యమ పోరాటాల్లో పాల్గొన్నారని, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేశారని తెలిపారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కే. జగదీష్, స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ కె.స్వర్ణకుమారి, బాబు రత్నాకర్, సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఐ సిపి ఎం జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజా, కమ్యూనిస్టు పోరాటాల్లో గద్దర్, జహీరుద్దీన్ పోషించిన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి వీరి మార్గంలో పయనిం చాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు ఒకే వేదికపైకి వచ్చి గద్దర్ జహీరుద్దీన్‌లకు నివాళులర్పించడం గర్వించదగ్గ విషయన్నారు . యూనిటీ ఆఫ్ మాల బాధ్యుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బిజీ క్లెమెంట్ , ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్ , కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బి.బొందయ్య , యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు కందుల ఉపేందర్ , గుమ్మడి కనకరాజులతో పాటు నేలకొండపల్లి మండల అధ్యక్షుడు అవుట మధు , ఖమ్మం రూరల్ మండలం రెంటాల శ్రీరాములు , ముదిగొండ మండలం నుండి ఉండేటి శ్రీనివాస్ రావు , కొనిజర్ల మండలం నుండి బైరం బాలరాజు , తిరుమలాయపాలెం మండలం నుండి కామటం లక్ష్మణ్ , యూనిటీ ఆఫ్ మాల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గౌరవ అధ్యక్షురాలు బందెల నాగలక్ష్మి , గుదిగొండ ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.





## నామ ముత్తయ్య ట్రస్ట్

# సేవలు అద్భుతం

(మొదటిపేజీ తరువాయి..)

చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సేవకు అడ్డా నామ నాగేశ్వరరావు అన్నారు. ఒక వైపు ప్రజా ప్రతినిధిగా, మరో వైపు తన తండ్రి నామ ముత్తయ్య పేరు మీద స్థాపించిన ట్రస్ట్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విభిన్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘనత నామ నాగేశ్వరరావుకే దక్కు తుందన్నారు. గతంలో పాలేరు నియోజకవర్గంలో మంచినీటితో అలమటించిన అనేక గ్రామాలకు వాటర్ ట్యాంకులను పంపించి, ఇంటింటికి మంచినీటిని అందించిన ఘనత కూడా నామ ముత్తయ్య ట్రస్ట్‌కే ఉందన్నారు.సేవకు ప్రతిరూపం నామ నాగేశ్వరరావు అని, ఆయన నేతృత్వంలో జిల్లాలో ఎంతో అభివృద్ధి జరిగిందని, జరుగుతుందని అన్నారు. కార్మిక పక్షపాతి కనుకనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో భారీ ఎత్తున ఆటో కార్మికులందరికీ ఖాకీ చొక్కాలు పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కూసుమంచి మండల అధ్యక్షులు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాష, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, పార్టీ జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న , నాయకన్ గూడెం సర్పంచ్ కాసాని సైదులు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాణోత్ శ్రీను నాయక్, నాయకులు వీరవెల్లి వెంకటేశ్వర్లు, వేదాద్రి నర్సింహారావు, కొక్కిరేణి సీతారాములు,బొలికొండ శ్రీకాంత్, కూసుమంచి శివాలయం డైరెక్టర్ నలగాటి నాగయ్య, ఆత్మ డైరెక్టర్ , ఎస్టీ సెల్ అధ్యక్షులు వడిత్య కోటి జాదవ్, కూసుమంచి మండల సోషల్ మీడియా నుంచి వడిత్య బాల కృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కపరబోయిన వెంకన్న, ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వం రెగ్యులర్ చేసి న్యాయం చేయాలి

- జోరు వానలోనూ 2వ ఏఎన్ఎంల ఆందోళన
- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగ నరసింహారావు

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు16, కెరటం న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా గత 15 సంవత్సరాలుగా కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. ఏఎన్ఎంలు చేపట్టిన నిరసన ధర్నాకు ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు సంఘీభావం తెలిపారు. జోరు వాన సైతం లెక్కచేయకుండా ఏఎన్ఎంలు ధర్నాను కొనసాగించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటూ వారిని వదిలించుకోవాలని చూస్తుందన్నారు. 1500 పోస్టులకు నోటిఫికేషన్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వెంటనే ఈ నోటిఫికేషన్ రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 5000 మంది ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ప్రజా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని అప్పటి యూపీఏ ప్రభుత్వం వీరిని విధుల్లోకి తీసుకుందన్నారు. వీరిని రెగ్యులర్ చేయకుండా కొత్త నోటిఫికేషన్లు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రజా ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న వీరిపై వివక్ష ఎందుకని కార్మిక చట్టాల ప్రకారం 180 రోజులు పనిచేసిన ప్రతి కార్మికుడ్ని రెగ్యులర్ చేయాలని చట్టాలు చెబుతున్నాయన్నారు. రెగ్యులర్ ఏఎన్ఎం లకు ఇచ్చే విధంగా వీరికి కూడా వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటాలను



ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని మండలాల నుండి 500 మంది సెకండ్ ఏఎన్ఎం ఈ ఆందోళనలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు సీతామాలక్ష్మి ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, సెకండ్ ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తమ్మారపు జయమ్మ, పోచపు రాజ్యలక్ష్మి, హేమలత, విజయమ్మ, శేషమ్మ, పుష్ప, నాగమణి, నర్సమ్మ, కల్పన, రాధ, లీలా, విజయ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్** ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మంజూరైన 57 చెక్కులకు గాను మొత్తం రూ. 34,88, 100 రూపాయల విలువచేసే చెక్కులను స్వయంగా లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్సీ, తాతా మధుసూదన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా సహకారం అందిస్తూ వేలాది కోట్ల రూపాయలు చెక్కుల రూపాన సహాయం అందుతుందని తెలిపారు. వివిధ అనారోగ్యాల కారణంగా ప్రవేటు హాస్పిటల్ లలో వైద్య సేవలు పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సీఎం సహాయ నిధి ద్వారా సహాయం అందించడం జిల్లా ప్రజా ప్రతినిధిగా తృప్తి చెందుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాల ద్వారా ఆదుకుంటున్న ఏకైక నేత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని లబ్ధిదారులకు వారు గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని ఆశీర్వదించి రానున్న రోజుల్లో అండగా నిలబడాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షుడు నల్లమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, మండే వీర హనుమంతురావు, రఘునాథ పాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, ఖమ్మం నగర కార్పొరేటర్ తోట రామారావు, డిసిసిబి డైరెక్టర్ చావా వేణు, వైస్ చైర్మన్ చామకూరి రాజు, లక్ష్మారెడ్డి, ముత్యాల వెంకట అప్పారావు, రవి, మీగడ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడి రెక్క ఉమా శంకర్, నెమలి కొండ వంశి, చెరుకుమల్ల రవి పాల్గొన్నారు.

## ఎందరో త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం

- 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మహేష్



**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి:** భారతదేశ స్వాతంత్ర్యం కోసం సాగిన సమరంలో ఎందరో త్యాగధనులు చేసిన ప్రాణత్యాగాలు, ఆత్మబలిదానాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందని జి. మహేష్ అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో అంబేద్క్ర్ యుత్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించిడం జరిగింది. గ్రామ ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని, గ్రామ శ్రేయస్సును, గ్రామం లోని పెద్దలను, పిల్లలను గౌరవిస్తూ విద్యకు ప్రథమ స్థానం ఇస్తూ అన్ని రంగాలలో గ్రామం ముందుకు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా మహేష్ ఆధ్వర్యంలో జి.గోపి, కే రోహిత్, కే వంశీ, జి.నవీన్, కే. చింటు, టి. నవీన్, ఎం. ఆది సహకరించారు.



## అమావాస్య సందర్భగా గోశాలలకు దాణా వితరణ

**వనం నాగయ్య, కెరటం న్యూస్:** శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెంలోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల మరియు కరిగిరి శ్రీ రంగనాధ స్వామి గుట్ట దేవస్థానం గోశాల వారికీ అధిక శ్రావణమాసం బహుళ అమావాస్య తిథి పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్, తవుడు వర్కింగ్ యూనియన్ యజమానులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యులు శ్రీ కందిబండ నరసింహారావు -వాణి దంపతుల ద్వారా సేకరించిన రూ.80,000/-ల విలువగల వరిగడ్డి వ్యాన్ ను రంగనాయకుల గుట్ట గోశాల వారికీ, అదేవిధంగా ఓం శ్రీకృష్ణ గోశాల వారికీ గో దాణా కు సంభందించిన తవుడు, మినప, పెసర, కంది చున్నీ, బెల్లం బాక్సులు, ఆకుకూరలు, కూరగాయలు, అరటిపండ్లు తదితర వస్తువులను శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షనా వితరణ చేయడం జరిగినది. కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు, సభ్యులు సూరినేటి మల్లేశం, జంగిలి రమణ, దేవరశెట్టి రామారావు, సోమారపు సుధీర్ కుమార్, పులిపాటి సంపత్ కుమార్, వంగవీటి నవీన్, పెనుగొండ రామ్మోహన్ రావు, సిరికొండ వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, ఇద్దిగాని నాగేశ్వరావు, చల్లా రమేష్, గోశాల భాద్యులు శ్రీ కేసా హనుమంతరావు, చైన్సింగ్ రాజపు రోహిత్ గార్లు దాతల పేరున శ్రీ సురభి హెూమము, గో పూజలు చేయించి, దాతలందరకు ధన్యవాదములు తెలియచేసినారు.



## 18న గద్దర్, జహీరుద్దీన్ అలీఖాన్

# సంస్మరణ సభ

- పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఈ నెల 18న తలపెట్టిన గద్దర్, జహీరుద్దీన్ అలీ ఖాన్ సంస్మరణ సభ పోస్టర్ ఆవిష్కరణ భక్త రామదాసు కళాక్షేత్రం నందు జరిగింది. గద్దర్ పాట హిమాలయమంతటిది. తెలుగు నేలపై గద్దర్ పాట విశేషమైంది. ఖమ్మం జిల్లాకు గద్దర్ కి విడదీయరాని అనుబంధం వుంది. ఈ 4 దశబ్ధాలలో తెలంగాణ లోని ప్రతి ఉద్యమం లోను గద్దర్ ఆట- పాట ప్రభావం ప్రతి ఒక్కరి పైన ఉన్నది. పీడిత ప్రజల హక్కుల గొంతుక జహీరుద్దీన్ అలీ ఖాన్ జీవితమంతా ప్రజల పక్షాన నిలబడ్డారు. ఈ మహాయోధుల సంస్మరణ సభ భక్త రామదాసు కళాక్షేత్రం లో ఆగష్టు 18న సాయంత్రం05. గంటలకు సంస్మరణ సభలి నిర్వహిస్తు న్నా ఖమ్మం జిల్లాలో విశేషమైన కృషి చేస్తున్న కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు ఈ సభలో పాల్గొంటారు. రాష్ట్రంలోని గద్దర్, జహీరుద్దీన్ అలీ ఖాన్ అభిమానులు, సహచరులు, పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కే.భాస్కర్, దేవిరెడ్డి విజయ్, పరకాల అజయ్, పాగి వెంకన్న కోటేశ్వరరావు, దశరథ, కొమ్ము రమేష్, కాల్వకట్టు జాను, మిమిక్రీ సుధాకర్, బంక బద్ర, బొమ్మెర ముత్యం, బీరెల్లి రమణ, మాచర్ల కృష్ణ, మునగాల వెంకటరత్నం, ముత్తయ్య, గోవింద గురువయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ పిల్డ్ హైవే భూ నిర్వసితులకు సంఘీబావం తెలిపిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా అఖిల పక్ష నేతలు రైతు పక్షాన నిలబడి నాగపూర్ టూ అమరావతి గ్రీన్ పిల్డ్ హైవే భూ నిర్వచితులకు సంఘిబావంగా ర్యాలీలో పాల్గొని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. అఖిల పక్షం తరుపున చేపట్టిన నాగపూర్ టూ అమరావతి భూ నిర్వాసితులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని రైతులకు న్యాయం చెయ్యలేని రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం చూస్తుంది వారి ఆటలు సాగవు రైతు పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడటానికి సిద్దంగా ఉంటుందన్నారు. రైతులకునష్టపరిహారం ఇచ్చే విషయంలో అలసత్వం వహించింది అందానికి మొన్న హైదరాబాద్ కొకపేట భూములు కోట్లకు అమ్ముకొని అమాయకులైన రైతుల భూములు తక్కువ రేటుకు లాక్కోవడం ఏంటని గట్టిగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను కడిగి పారేశారు కచ్చితంగా రైతు పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు,ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు మహమ్మద్ జావేద్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులుబాలాజీ నాయక్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,వైరా నియోజకవర్గ పి సి సి సభ్యులు వడ్డే నారాయణ,ఎస్టీ సెల్ అధ్యక్షులువైరా నియోజకవర్గ పి సి సి సభ్యులురాందాస్ నాయక్, జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు గోపి యాదవ్ బోజెడ్ల సతీష్ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, సైదులు నాయక్, మిక్కిలినేని నరేందర్, ఖమ్మం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ ఖమ్మం నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవత శంకర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాయక్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటె ముక్కల నాగేశ్వరరావు,మారం కరుణాకర్ రెడ్డి, సన్నీల్ల వెంకటేష్ బచ్చలకూర నాగరాజు, జెర్రిపోతుల అంజని కుమార్ ఎడవల్లి నాగరాజు, బోజెడ్ల సత్యన్నారాయణ,పొదిల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఎంసి రిటైల్ కూరగాయల మార్కెట్ నూతన అధ్యక్ష, కార్యదర్శులకు అభినందనలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బుధవారం స్థానిక మంత్రి గారి క్యాంప్ ఆఫీసు నందు గౌరవనీయులైన రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ను హృదయపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీకి అందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు అన్నారు భవిష్యత్తులో మీకు ఏ సహాయం కావాలన్నా తన దగ్గరకు వస్తే అర్ధరాత్రి అయిన సమస్యను తీరుస్తానని మంత్రిగారు తెలియజేసినారు. సత్కరించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దొర్యపల్లి శ్వేత నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసినవారు ఏఎంసి రిటైల్ కూరగాయల మార్కెట్ నూతన అధ్యక్షులు ఎండి ఫజల్ గుండుపనేని నాగేశ్వరరావు, ఎండి షఫీ, వైవి.కొండల మిర్చి జానీ అంజి సతీష్ సాయి జివిఆర్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఫజల్ ని మంత్రి శాలువాతో సత్కరించడం జరిగింది.

## టెన్త్ విద్యార్థులకు బహుమతి ప్రదానం

**చింతకాని, కెరటం న్యూస్**



గత విద్యా సంవత్సరం 2022-23 పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన వారికి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున నేరడ హై స్కూల్ నందు ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులకు షేక్ ఖాసిం సాహెబ్ జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారుడు షేక్ బిక్కు సాహెబ్ విద్యార్థులకు మెడల్ మరియు నగదు బహుమతులు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన ముగ్గురు విద్యార్థులు మేడ స్రవంతి , షేక్ అజీమ్, పులిపాటి రాము, ఈ ముగ్గురు విద్యార్థులకు గత సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాల్లో 9.2 జిపిఏ సాధించారు. ప్రధానోపాధ్యాయులు గ్రామ పెద్దలు సమక్షంలో వారికి బహుమతి ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడ జడ్పీ ఎస్ ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ మొహమ్మద్ హుస్సేన్, గ్రామ సర్పంచ్ గొర్రెముచ్చు ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, ఎంపీటీసీ కొల్లి యామిని, గ్రామ పెద్దలు కొల్లి వెంకయ్య, ముహమ్మద్ సిద్దిక్, శంకర్రావు, రాజు సార్, కనకపుడి వెంకటి, నున్న నాగమణి, సరోజినీ, కే.వెంకమ్మ, షేక్ మదర్ సాహెబ్ (జర్నలిస్ట్) పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వి శ్రీనివాస్, సి హెచ్ లక్ష్మీ నిర్మల, కేఎల్ నరసింహారావు, ఏ లక్ష్మయ్య, ప్రతాప్, జై హర్షియ , ఏ విజయ అమృత కుమార్, ఏ.హంసాలి గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మిరప నారు విక్రయాల్లో నర్సరీదారులు నాణ్యత పాటించాలి

**షేక్ ఖలీల్ పాషా, కెరటం న్యూస్ ప్రతినిధి**

మిరప నారు విక్రయాల్లో నర్సరీ దారులు నాణ్యత పాటించటం ద్వారా మంచి దిగుబడి వస్తుందని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి అనసూయ తెలిపారు. మధిర వ్యవసాయం మార్కెట్ యార్డ్ నందు రైతు వేదికలో ఉద్యాన, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మిరప నారు పెంచే నర్సరీ దారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రైతులు లైసెన్సు పొందిన నర్సరీ దారుల నుంచి మాత్రమే నారు కొనుగోలు చేయాలని చెప్పారు. సరైన ధరలకే రైతులకు మొక్కలను అమ్మాలని సూచించారు. నర్సరీదారులు అమ్మకాలు, కొనుగోళ్లు పకడ్బందీగా లెక్క ప్రకారం జరగాలని సూచించారు. నర్సరీలలో మేలైన యాజమాన్య పద్దతులు పాటించాలని తెలిపారు. రైతులకు ఆరోగ్యవంతమైన, నాణ్యమైన నారును అందించడం వల్ల అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, మధిర వ్యవసాయ శాఖ ఏడీ కొంగర వేంకటేశ్వర రావు, నియోజకవర్గ ఉద్యాన శాఖ అధికారి నగేష్, వ్యవసాయ శాఖ ఏవోలు, నర్సరీ యజమానులు పాల్గొన్నారు.






## నిరుపేద విద్యార్థికి జాంబవవారసులం గ్రూపు ఆర్థిక చేయూత

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన నంద్ర సాయి కార్తీక్ కు ఇటీవల గుజరాత్ లోని సూరత్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో సీట్ వచ్చింది, ఈ సీట్ కి ఫీజు చెల్లించే స్తోమత లేకపోవడంతో జాంబవవారసులం గ్రూపు ని సంప్రదించటంతో గ్రూపు సభ్యులు అందరూ కలిసి జమచేసిన 20,000/-రూపాయలను ఖమ్మం టూటౌన్ కుమారస్వామి చేతులమీదుగా సాయికార్తీక్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రూపు బాధ్యులు పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, కేదాస్.కృష్ణ, పెనుగూరి.కోటేశ్వరరావు, కేదాస్.కిరణ్, యడెల్లి.వెంకట్, నంద్ర.లెనిన్ తదితరులు పాల్గొనటం జరిగింది.

## గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన అన్నం సేవా పౌండేషన్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఇటీవల ఖమ్మం రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ఫారంలో గుర్తుతెలియని పాతికేళ్ల యాచక యువకుడు మృతి చెందగా ఖమ్మం రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురుకి తరలించి భద్రపరిచినారు మృతదేహం కొరకు ఇప్పటివరకు ఎవరు రానందున మృతదేహానికి శవపరీక్ష చేయించి దహన సంస్కార నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి అప్పగించిన ఖమ్మం రైల్వే పోలీస్ ఎస్ఐ పారుపల్లి భాస్కర రావు గారు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న అన్నం పౌండేషన్ మల్లేపల్లి లోని వైకుంఠధామంలో దహన సంస్కారం చేయడం జరిగినది. కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు. సిబ్బంది పాల్గొన్నారు.

